నమస్తే తెలంగాణ

మహబూబ్‌నగర్ నారాయణపేట

5 | మహబూబ్‌నగర్, శనివారం 22 మార్చి 2025 | MAHABUBNAGAR NARAYANPET

కొత్త రేషన్‌కార్డు రాలే..

మాకు రేషన్‌కార్డు లేకపోవడంతో కొత్త కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా రాలేదు. మూడు, నాలుగు సార్లు ఆన్‌లైన్‌లో అప్లై చేసినా.. అధికారులకు దరఖాస్తు చేసుకున్నా కార్డు మంజూరు కాలేదు. అధికారులను అడిగితే వస్తదని చెబుతున్నారు.. కొంత మందికి ఎమ్మెల్యే ప్రొసీడింగ్‌లు ఇచ్చినా.. మిగితా వారికి ఇవ్వలేదు.. అసలు వస్తదో లేదో తెలియని పరిస్థితి.

- ఆంజనేయులు, ఇబ్రహీంబాద్, హన్వాడ మండలం, మహబూబ్‌నగర్

ముగ్గు పోయకపోవడంతో గుడిసెలోనే ఉంటున్నా..

ఇందిరమ్మ ఇల్లు వచ్చిందంటే ఎంతో సంతోషపడ్డా.. కానీ ఇల్లు నిర్మాణం కోసం అధికారులు ముగ్గుపోస్తారని చెబుతున్నారు.. కానీ ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు ముగ్గు పోస్తారో.. తెలియని పరిస్థితి. ఇల్లు లేకపోవడంతో ఇప్పుడు గుడిసెలోనే జీవనం గడుపుతున్నాం. త్వరగా ఇల్లు నిర్మిస్తే బాగుంటుంది. మాకు ఇచ్చిన ఇంటి ప్రొసీడింగ్‌పై కలెక్టర్ సంతకంలేదు.

- జ్యోతి, ఇబ్రహీంబాద్, హన్వాడ మండలం

ఇంటి నిర్మాణానికి ముగ్గు పోయకపోవడంతో ఖాళీ స్థలంలో దిగాలుగా లబ్ధిదారురాలు

నాకు ఇందిరమ్మ ఇల్లు కావాలి

నాగర్‌కర్నూల్ మండలం నాకు ఉన్న పాత ఇల్లు కూలి పోయింది. ఇద్దరు కొడుకులతో పూరిగుడిసెలో ఉంటున్నారు. మా గ్రామంలో ఇండ్లు వస్తాయని అధికారులు చెప్పిండ్రు. ఇప్పుడేమో మా పెద్ద కొడుక్కి మాత్రమే ఇల్లు వచ్చిందంటున్నరు. నాకు తర్వాత వస్తదని చెబుతున్నరు.. కానీ నమ్మకం లేదు. వాన పడితే పూరి గుడిసెలో ఉండడానికి ఇబ్బందులు పడుతున్నా. నాకూ ఇందిరమ్మ ఇల్లు ఇయ్యాలె.

- దేవమ్మ, పెద్దాపూర్, నాగర్‌కర్నూల్ జిల్లా

పెద్దాపూర్‌లో గుడిసె ఎదుట దిగాలుగా కూర్చున్న దేవమ్మ(కుడివైపు)

- పైలట్ గ్రామాల్లో సంక్షేమం అంతంతే
- కానరాని వందశాతం పథకాల జాడ
- ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనా గుడిసెలో ఉంటున్న లబ్ధిదారులు
- రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు

గుడిసె ఎదుట మంజూరైన ఇంటి ప్రొసీడింగ్‌తో జ్యోతి

ఆదర్శం..

అరకొరే..!

అటకెక్కిన పథకాలు!

హన్వాడ, మార్చి 21 : ఆరు గ్యారెంటీలలో భాగంగా నాలుగు పథకాలు అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మండలానికో పైలట్ గ్రామాన్ని ఎంపిక చేసింది. జనవరి 26వ తేదీన ఆర్భాటంగా రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను వంద శాతం చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా హన్వాడ మండలంలో ఇబ్రహీంబాద్‌ను సెలెక్ట్ చేశారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిరబోయితోపాటు ఉన్నతాధికారులు ప్రారంభించారు. ప్రారంభానికి రోజు ముందుగా పబ్లిసిటీ కోసం 5 నుంచి 10 మందికి ఇండ్ల పత్రాలు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా పత్రాలను అందజేశారు.

వందశాతం అమలేదీ?

ప్రభుత్వం ఎంపిక చేసిన గ్రామంలో నాలుగు పథకాల అమలు ఎక్కడా కనిపించడం లేదు. 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే' అన్న చందంగా పరిస్థితి తయారైంది. ఇబ్రహీంబాద్‌లో 10 వార్డులకుగానూ జనాభా 1,697, ఓటర్లు 1,426 మంది ఉన్నారు. 391 మంది ఇండ్లకు దరఖాస్తులు చేసుకోగా 97 మందికి మంజూరయ్యాయి. కానీ ఐదు నుంచి 10 మందికి మాత్రమే ప్రొసీడింగ్స్ అందించారు. అలాగే 159 మంది రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకుంటే 101 మందికి వచ్చాయి. వచ్చినా కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయలేదు. దీంతో ఎప్పుడు ఇస్తారా..? అని ఎదురుచూస్తున్నారు. గ్రామంలో ఏడుగురికి మాత్రమే ఇందిరమ్మ భరోసా కింద రూ.6 వేల చొప్పున డబ్బులు జమ చేశారు. ఇక భూమిలేని వారు ఉన్నారు. రైతుభరోసా కింద మూడు రెవెన్యూ గ్రామాలకు కలిపి మొత్తం 580 మంది రైతులకు రూ.3.80 కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశామని అధికారులు తెలిపారు. అయితే నాలుగు పథకాల అమలు మాత్రం శూన్యం. ప్రభుత్వం గ్యారెంటీలు అమలు చేస్తున్నామని గొప్పలు చెబుతున్నా.. పైలట్ గ్రామాల్లో ఎక్కడా అమలు కావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ముగ్గు పోయక గుడిసెల్లోనే లబ్ధిదారులు

ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అధికారులు లబ్ధిదారుల పేర్లు వెల్లడించడంతో సంతోషంతో వారు ఉంటున్న నివాసాలను తొలగించారు. ఇండ్ల నిర్మాణం కోసం ముగ్గుపోసినా.. నేటికీ ఇంకా గుడిసెల్లోనే జీవనం గడుపుతున్నారు. అప్పుడు.. ఇప్పుడు.. అంటూ అధికారులు చెబుతున్నారని పలువురు వాపోయారు. లబ్ధిదారులకు ఇండ్ల ప్రొసీడింగ్‌లు అందించినా వాటిపై కలెక్టర్ సంతకంలేదు. ప్రొసీడింగ్ నెంబర్లు వేయలేదు.. ఇంతకు ఇండ్లు మంజూరు అయ్యాయా..? లేదా..? అన్న అయోమయంలో ఉన్నారు.

ఇబ్రహింబాద్‌లో కొత్త ఇంటి నిర్మాణం కోసం పాత ఇల్లును కూల్చుకున్న ఆంజనేయులు

నిబంధనలకు విరుద్ధంగా..!

- దేవుడి మాన్యంలో ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్
- ఇండ్లు లేని వారికి మంజూరు కాలేదని పలువురి ఆరోపణ

నాగర్‌కర్నూల్, మార్చి 21 : కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఆర్భాటంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రుణమాఫీ, కొత్త పింఛన్లు, నూతన రేషన్ కార్డులు అర్హులకంటే అనర్హులైన అధికార పార్టీ నాయకులకే వందశాతం అమలైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ స్కీములను అమలు చేసేందుకు మండలానికో పైలట్ గ్రామాన్ని జనవరి 26వ తేదీన ఎంపిక చేశారు. మంజూరుచేసే అభివృద్ధి పథకాలను వివరిస్తూ గ్రామసభలు కూడా నిర్వహించారు. కొన్ని చోట్ల జాబితాలు ఎంపిక చేసి అర్హుల పేర్లు ప్రకటించారు. పథకాల్లో అనర్హుల పేర్లు జాబితాలో ఉన్నాయని, అర్హులకు మోసం చేశారని, ఇల్లు ఉన్న వారికే ఇల్లు మంజూరు చేశారనే వివిధ రకాల కారణాలు చూపుతూ ప్రజలు గొడవకు దిగిన విషయం తెలిసిందే. అప్పట్లో అధికారులు చేసేది లేక దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఆలస్యమైనా పథకాలు అందుతాయనే హామీతో సమావేశాలను ముగించారు. ఇక తర్వాత తాము ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందవచ్చని అంతా అనుకున్నారు. కానీ ఎంపిక చేసిన గ్రామాల్లో పథకాల అమలు అటకెక్కింది.

పథకాల అమలు అసంపూర్తిగా..

పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామాల్లో పథకాలు పూర్తిస్థాయిలో అమలు పరచడం అధికారులకు తలనొప్పిగా మారింది. ఒక్కో ఇంట్లో ఇద్దరు ముగ్గురు అర్హులు ఉంటే ఒకరికే పథకం వర్తింపజేయడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన నాగర్‌కర్నూల్ మండలం పెద్దాపూర్‌లో ఇలాంటి సమస్యే ఎదురవుతోంది. ఒక ఇంట్లో ఇందిరమ్మ ఇల్లు పొందేందుకు ముగ్గురు ఉంటే ఒకరికే మొదటి విడుతగా ఇస్తుండడంతో మిగతా అర్హులైన ఇద్దరు లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. పథకాలు అందరికీ అందుతాయనుకున్న ఈ గ్రామస్తులకు నిరాశే మిగిలింది. గ్రామం మొత్తంలో 41 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా ఇద్దరున్న ఇంట్లో ఒకరికి మాత్రమే మొదటి విడుతగా ఇల్లు వస్తుందని చెప్పడంతో మిగతా వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ భరోసాకు ఏడాదికి రూ.12 వేలు పొందేందుకు కేవలం ఏడుగురు మాత్రమే ఎంపికయ్యారు. ఇందుకు ఉపాధి పథకంలో పనిచేస్తూ భూమిలేని అర్హులను ఎంపిక చేసేందుకు మెలిక పెట్టడంతో ఈ పథకం ద్వారా లబ్ధిపొందే అర్హులు పూర్తిగా తగ్గిపోయారనే చెప్పవచ్చు. ఇక రైతు భరోసా ఎకరానికి రూ.6 వేల చొప్పున ఇస్తున్న పెట్టుబడి సాయం కూడా అంతంత మాత్రంగానే అందుతుందని రైతులు నిరాశతో ఉన్నారు. కొత్తరేషన్ కార్డులకోసం ఇప్పటికి 30 కుటుంబాలను గుర్తించినా అవి అందకపోగా, ఇంకా మీసేవ, గ్రామసభల ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు కొత్త కార్డులు అందలేదు. ఉన్న కార్డుల్లో తమ పిల్లల పేర్లను చేర్చడంలో తాత్సారం జరుగుతోంది. ఇప్పటికీ చాలా మంది పాత రేషన్ కార్డుదారులక